

# సాధించెనే

**శైద్రి**

"సాధించెనే ఓ మనసా
బోధించిన సన్మార్గ వచనములు
బొంకుచేసి తాపట్టిన పట్టు
సమయానికి తగుమాట లాడెనే...."

—శ్రీ త్యాగరాజ స్వామి

పాపం. మహాత్ముడు ఏ సందర్భంలో. ఎంతటి సూక్ష్మార్థంతో అన్నాడో! లక్ష్యం సిద్ధించే వరకూ పట్టు వదలని వాళ్ళు భూగోళం మీద లెక్కలేనంత మంది వుండే వుంటారు. అప్పుడూ ఇప్పుడూ కూడా.

నయాన కాకపోతే భయాన. రాజ మార్గాలు వదలి సందులంట. గమ్యాన్ని చేరుకునేవాళ్ళు. ఉత్తర దక్షిణాల దిక్కులు చూసుకునేవాళ్ళు- అలాంటి వాళ్ళలో.

భారత దేశంలో ఓ మహానగరంలో. ఓ మెడికల్ కాలేజి ఉమన్స్ హాస్టలు రూం నెంబరు పదహారులో- త్యాగరాజు పల్లవికి మరో ప్రూఫ్: సిద్ధాంతానికింకో ధ్రువీకరణ- పంచరత్నానికింకో కోణం.

ఆడపిల్లల హాస్టలు గదుల్లో సిగరెట్టు పొగ సుళ్ళు తిరగడం. ఈ రోజుల్లో ఆశ్చర్యపడాల్సిన విషయంకాదేమో. కాని. వైద్యశాస్త్రం చదువుకునేవాళ్ళలోనే సిగరెట్లు. త్రాగుడు. డ్రగ్స్ అలవాట్లు చాలా ప్రబలంగా వుండడం ఆలోచించతగ్గవే.

పదహారో నంబరు గది తలుపు తెరిచిన ఉష ఒక్క క్షణం వెనక్కి తగ్గింది. అటూ యిటూ చూసింది. వార్డెన్‌గాని. పెద్దతలకాయలేవన్నాగాని కనబడతాయేమోనని. తర్వాత గది తలుపులు బార్లా తెరిచి. కర్చీఫ్‌తో ముక్కు మూసుకుని. ఫాన్ ఫుల్‌స్పీడ్‌లో పెట్టింది. కిటికీలు తెరిచింది.

"అబ్బబ్బ విశీ. ఎన్నిసార్లు చెప్పాను? ఫాన్ వేసుకునీ. కిటికీ తెరిచీ తర్వాత సిగరెట్టు బయటికి తియ్యమని" అంది.

"సారీ."

ఓ మంచం మీద బోర్లా పడుకుని వుంది

---

షో కేసులోలాగా జీన్స్‌లో అందాలు ప్రదర్శించే లిబరేటెడ్ యంగ్ లేడీ డాక్టర్స్. 'సాధించే' ప్రొఫెసర్స్‌తో వుండే మెడికల్ కాలేజి కథ!

---

విశాల. ఓ చెయ్యి కింద వేలాడుతోంది. రెండు వేళ్ళ మధ్య ఓ సిగరెట్టు. నేల మీద ఆష్ ట్రే. విశాల విప్పి పడేసిన హైహీల్సు రూం మధ్యలో వున్నాయి. ఎవరైనా చూసు కోకుండా నడిస్తే పల్టీ కొట్టించడానికి సిద్ధంగా.

రెండో మంచం మీద కూర్చుని తన జోళ్ళు విప్పే ప్రయత్నంలో పడింది ఉష. విశాల పేరుకి తగ్గట్టు వుంటుంది. అయి దడుగుల ఎనిమిదంగుళాల పొడుగు. దానికి హీల్సు జత చేస్తుంది. ఆమె జానీ లాగా అందంగా ఉంటుంది. వార్డ్స్‌కి చీర కట్టు కున్నా. మిగతా సమయాల్లో జీన్సులోనే వుంటుంది. విశాల పక్కన నడిచేందుకు మగాళ్ళు సిగ్గుపడతారు.

ఉష వేరు. అయిదడుగుల అయిదంగు ళాలు. సన్నగా నాజూగ్గా, తెల్లగా, ఎంచక్కా వుంటుంది. పెద్ద కళ్ళు, జలపాతంలా దూకే పట్టులాంటి జుట్టూ! ఉషతో మాట్లాడేందుకు తహతహలాడని స్టూడెంటు లేడు కాంపస్‌లో. కొంత మంది లెక్చరర్లు కూడా!

"ఆ తలుపు వేసిరా. నీకో సంగతి చెప్పాలి" అంది విశాల లేచి కూర్చుంటూ. ఉష జోళ్ళన్నింటినీ ఓ గోద్రెజ్ కిందకి తోసింది. తన బాగ్‌నీ, పుస్తకాలనీ టేబుల్ మీద సర్దింది. వెళ్ళి తలుపు మూసి వచ్చింది. కిటికీ రెక్కలని కిందవాటిని మూసి చీర విప్పసాగింది.

ఒక తలగడాని ఒళ్ళో పడేసుకుని కూర్చుంది విశాల. ఆమె ఫ్రింజ్ నుదుటిని మూసేస్తోంది. విసుగ్గా దాన్ని పక్కకితోసుకుంది. విశాల అమాయకంగా నోట్లో వేలు పెడితే కొరకలేనట్టువుంటుంది. అది కేవలం ఎదుటివాళ్ళ భ్రమేనని విశాలతో మాట్లాడిన అయిదునిముషాల్లో తెలిసి పోతుంది. విశాల చాలా తెలివైనది. చురుకైనది.

"చెప్పు మరీ." ఉష చీరకి పెట్టిన పిన్నులు తీస్తూ అంది.

"ఏదో ఓ రోజు నీ చీర చిరుగుతుంది మామ్మాయ్. ఎవరో తొక్కుతారు. కిందకి రానీని కుచ్చెళ్ళు ఫర్ మంటాయి." కుతూహలంగా చూస్తూ అంది విశాల.

"నిన్నే అడగాలి జోస్యం.... శకున పక్షివి." ఉష చీర మడత పెడుతోంది.


"ప్లీజ్ ఉషలూ ఆ యాష్ ట్రే అంది వ్వమ్మా. వంగలేను కాని." సిగరెట్టుకింద అరి చెయ్యి పట్టింది విశాల. యాష్ ట్రే అందించి మంచం మీద కూలబడింది ఉష. రవిక విప్పసాగింది. "అసలా సంగతేమిటో చెప్తావా లేదా?"

"చెప్తాను గానీ, ఎలా చెప్పాలో ఆలో

పళ్ల డాక్టర్లు చెబుతున్నారు
చిగుళ్ల బాధలు, దంతక్షయం అరికట్టడానికి,
నియమానుసారంగా పళ్లను బ్రష్ చేసుకొని,
చిగుళ్లను మాలిష్ చేసుకోవాలి.

ఫోర్‌హెన్స్ డబుల్ యాక్షన్
టూత్‌బ్రష్ వాడండి

మీ పళ్లను శుభ్రపరచడంతోపాటు చిగుళ్లను మాలిష్
కూడా చేయడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది





పళ్లను బ్రష్ చేసుకోవడానికి, చిగుళ్లను
మాలిష్ చేసుకోవడానికి ఫోర్‌హెన్స్ పద్ధతి
నేర్చుకోండి. "పళ్లు, చిగుళ్లను గురించి తీసుకో
వలసిన శ్రద్ధ" అనే రంగుల పుస్తకం ఉచితంగా
కావాలంటే పోస్టు ఖర్చుకోసం 25 పైసల స్టాంపు
జతపరుస్తూ, ఈ చిరునామాకు వ్రాయండి: ఫోర్‌హెన్స్
డెంటల్ అడ్వయిజరీ బ్యూరో, డిపార్ట్‌మెంట్
నెం. B46-219, పోస్టు బేగ్ 11463, బొంబాయి 400 020.
ఏ భాషలో కావాలో వ్రాయండి.

ఫోర్‌హెన్స్ టూత్ బ్రష్‌లు
ఇంటిల్లిపాది కోసం
అడల్ట్ (మీడియం మరియు సాఫ్ట్) * జూనియర్ * బేబీ

Regd. T.M: Geoffrey Manners & Co. Ltd. 219F-152 TEL

"వనితా జ్యోతి" చదవండి!

తెల్ల మచ్చల వైద్యం
వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి



తెల్ల మచ్చల నుండి విముక్తి పొందిన వేలకొలది రోగులు నుండి ప్రశంసలు అందినవి. అది అంత ప్రశంసలు పొందరానికి కారణం ఏమిటంటే ట్రీట్‌మెంట్ మొదలవ్వగానే మచ్చల యొక్క రంగు మారి పోవడం మొదలవుతుంది. మరియు క్రమంగా చర్మం యొక్క రంగు వస్తూ ఉంటుంది. ఒక్కసారి సేవించిన తరువాత అది ఎంత బాగా పనిచేస్తుందో చూడండి. నిరాశ చెందిన వేలకొలది రోగులు ఈ చెడు జబ్బు నుండి విముక్తి పొందారు ఇంకా పొందుతూ ఉన్నారు. ప్రచారం కోసం ఒక ప్యాకెట్ మందును ఉచితంగా ఇస్తూ ఉన్నాం. మీరు అనేక విధాలుగా నిరాశ చెంది ఉంటారు ఒక్కసారి వాడి చూడండి. ఎక్కడెక్కడ మచ్చలున్నాయో ఎంత పెద్దవో లేదా ఎన్ని రోజుల నుండి ఉన్నాయో మొదలయిన వివరాలను వ్రాయండి.

ఈ వైద్యంకోసం మందును ఎవరైనా చేయవచ్చును విశ్వసనీయమైన ఫలితాన్ని చూచి మొదలెట్టండి. BHARAT AYURVEDASHRAM P. O. KATRI SARAI (GAYA)

చించని...." విశాల యింకో సిగరెట్టు వెలిగించుకుంది. పొగలోకి సీరియస్‌గా చూసింది.

ఉష కాఫ్తాను తొడుక్కుని కిటికీలు తెరిచింది. సిగలాగా ముడి చుట్టిన జడని విప్పసాగింది. "ప్రతాప్ గురించా?" ఓరగా చూస్తూ అడిగింది.

"కాదోమ్." తన జుట్టులోంచి ఒక వెంట్రుకని లాగి మొహం ముందరగా పట్టుకుంది సిగరెట్టు తగిలించి చూపింది. చురచురా కాలి ముడుచుకునిపోతున్న వెంట్రుకని సాలోచనగా చూసింది.

ఉష లేచి దువ్వెన అందుకుంది. "ఏంటా పనీ" అంది. ఎంత వద్దనుకున్నా కంఠంలో ఆత్రం చోటుచేసుకుంది విశాల ఎప్పుడూ యింతసందేహించిన పాపాన పోలేదు. ఏ విషయమన్నా చెప్పడానికి. తాము జేరిన కొత్తలో ఉషని పిచ్చిగా ఆరాధించిన ఓ సిక్కు కుర్రాడిని రెండ్రోజుల్లో తన చుట్టూ తిప్పుకుంది విశాల. ఉష నిలదీసి అడిగితే తక్కున జవాబు చెప్పింది "కావాలంటే నిన్నుమించగలనన్న ఆత్మధైర్యం కావాలి నాకు లేకపోతే నీతో రూమ్మేటుగా వుండలేను. అది నా తత్త్వం. అంతే"

అని! రెండ్రోజులు మాట్లాడుకోలేదు యిద్దరూ. తర్వాత ఉషకే నవ్వొచ్చింది. తన పంతానికి! తను మట్టుకు అతడ్ని సీరియస్‌గా తీసుకుంది కనకనా! విశాలా అతడ్ని తిప్పిగొట్టేసింది. "నాకేంఅతనంటే అమర ప్రేమ ఏడవ లేదు" అని.

సిగరెట్టుని యాష్‌ట్రేలో వుంచి చెయ్యి జాపింది విశాల. "ఇవ్వు. నే దువ్వి పెడతాను" అంది.

ఉష విశాల ముందు నిలబడింది. దువ్వెన అందించి.

"ఉషలూ మొన్న చెప్పాను గుర్తుందా. కాంటీనులో పార్థసారథి పట్టుకుని తిట్టాడనీ..." విశాలకి ఉష జడంటే మహా సరదా. తన జుట్టు భుజాలు తాకనివ్వదు; కేశ పోషణ టైమ్ వేస్ట్ అంటుంది. కాని ఉషని అరంగుళం కూడా కత్తిరించనివ్వదు.

"మళ్లా దొరికావా!" ఉష గుండె వేగం ఎక్కువయింది. పార్థసారథి చాలా పలుకుబడి వున్న ప్రొఫెసరు. అతన్ని నిర్లక్ష్యం చేసినవారెవరూ బాగుపడలేదు. మార్కులు వేయించడం దగ్గర్నుంచీ ఉద్యోగాలు ఇప్పించటందాకా.... కాలేజీకి మకుటం లేని మహారాజు. ఆనరరీ ప్రొఫెసరు. పెద్ద ప్రాక్టీసుంది. ఇదంతాకాక నలభై ఏళ్ళు కూడా వుండి వుండవు! చాలా కలుపుగోలుగా. సరదాగా వుంటాడు కూడా.

ఇంతటివాడు. ఆ రోజు కాంటీనులోకి ఎందుకొచ్చాడో.విశాల అదృష్టంబాగుండబట్టి- "ఏబీసీడీలు రావా? పాకెట్టు మీద, మీ పాఠాల పుస్తకాల్లో ఏం రాసుందో చదవలేదా?" అనేసి, మాటలోని కరుకుదనాన్ని వ్యతిరేకించేలా భుజంతట్టి నవ్వేసి కదిలాడు.

సిగరెట్టు నేలపడేసి కసిదీరా తొక్కుతూ విశాల "సనాఫేబిచ్" అని సణగడం అతనికి వినిపించే వుండాలి మరి. అంత గట్టిగా సణిగింది!

పక్కన తనున్నా కొంచెం చల్లబడి వుండేవాడని ఉష అనుకుంది. అదే అంది. విశాల పెదవులు వంకరగా తిప్పింది. "మనకి. అతనికీ సంబంధం లేదుగా. మన సెట్టుకి అతని పాఠాలు వినే అదృష్టమూ లేదాయె. అనవసరంగా ఎందుకు కాకా పట్టడం. శ్రమ వేస్టు" అంది.

మళ్ళీ సిగరెట్టుతో అతనికి పట్టుబడితే. అందులోనూ విశాల నోటికి తాళం వెయ్యకపోతే. విశాలకి పేరుకి ముందు డాక్టర్ డిగ్రీ ఈ జన్మని కింక రాదు!

"ఉహుం పని కట్టుకుని కబురంపించాడు. ఆఫీసులో ఏడున్నరకి హాజరవమని. ఏ ఆఫీసు అని అడక్కు. అతని యింట్లో"

శుభవార్త



నాడీ ప్రవీణ, దీర్ఘరోగ నిపుణులు

డా॥ ఎన్. ఎస్.రావు, M.B.H.R.M.P

గారిని సంప్రదించండి.

రావూస్ ప్రోడక్ట్సు & క్లినిక్,

ప్లాట్ నెం. 471, మాదాపురం రోడ్‌లో జూబ్లీ హిల్సు
కో- ఆపరేటివ్ సొసైటి బిల్డింగ్సు,
బంజారాహిల్సు ఎక్స్‌టెన్‌షన్.

హైదరాబాద్-500 034 (నాంపల్లి నుండి బస్సు రూట్ '9V')

శరీర బలహీనత, పూబగా పెరుగుటగాని, చిన్నప్పటినుండి ఏ మందువలన లాభ కాకపోవుట, అంగములు వుండవలసిన సైజులో వుండకపోవుట, నరముల బలహీనత మానసిక వ్యాధులు, ఫిట్సు, భయం, గుండెదడ, రక్త ప్రసరణ ఎక్కువగావడంలేక తక్కువగావడం, సర్వవిధములగు దగ్గులు, ఉబ్బసం, బొత్తికడుపు ఎత్తుగా పెరగడం, జలోదరం, కడుపునొప్పి, గ్యాస్ట్రిక్ ట్రబుల్సు, లివర్ జబ్బులు, కడుపులో గాలిచేరుట, స్త్రీల ముట్టుకట్టునొప్పి, కసుమవ్యాధి(ఏ రంగైనా సరే), మూత్రవ్యాధులు, మూలశంఖ, సుఖవ్యాధులు, స్త్రీలకుగాని, పురుషులకుగాని ఒకరిపై ఒకరికి విముఖత, పిల్లలు లేకపోవుట, వీపునొప్పి, నడుము నొప్పి, కీళ్ళ వ్యాధులు, వాపు, నీరు చేరుట, చర్మవ్యాధులు, పుండ్లు ఎక్కడైనా చర్మము దళసరి ఎక్కుట, బోదవాపు, జ్వరం, పక్షవాతం మొదలైన వ్యాధులు దీర్ఘవ్యాధులుగా పరిణమించినపుడు మాత్రమే వీరు చికిత్స చేయుదురు. తరుణ వ్యాధులు వీరు తీసుకోరు.

సంప్రదించు కాలం : ఉ. 7 గం. నుండి సా. 5 గం. వరకు
పరీక్ష ఫీజు రు. 15/- చికిత్సకు అదనం.

1 & 2 తేదీలలో హైదరాబాద్‌లోని వెంకటేశ్వర లాడ్జిలో (లక్-డీ-క-పూల్) సంప్రదించవచ్చును.

ప్రతినెల క్యాంపులు : 5వ తేదీ కర్నూలు- న్యూ ఉడిపి హోటల్, పెద్ద మార్కెట్‌వద్ద, 6వ తేదీ గుంతకల్- శ్రీలాడ్జి; 7వ తేదీ కడప- ద్వారకాలాడ్జి; 8వ తేదీ తిరుపతి- భీమాస్ అనెక్సు లాడ్జి; 9, 10 తేదీలు మద్రాస్- కోమల విలాస్, నెం. 6 ఫ్రాన్సు జోసఫ్‌స్ట్రీట్ (జి. టి.) హైకోర్టు ఎదురుగా; 11వ తేదీ నెల్లూరు- రామవిహార్; 12వ తేదీ గుంటూరు- ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్‌రోడ్; 13, 14 తేదీలు రాజమండ్రి- శాంతినివాస్ (మెయిన్‌రోడ్); 15, 16 తేదీలలో వైజాగ్- బృందావన్ లాడ్జి, డాబాగార్డెన్సు; 17వ తేదీ విజయవాడ- మోడరన్ కేఫ్ లాడ్జి (గాంధీనగర్); 18వ తేదీ ఖమ్మం- మయూర్ కేఫ్, (శేషమహల్ లాడ్జి); 19వ తేదీ వరంగల్-హోటల్ నటరాజ; 20వ తేదీ నుంచి హెడ్డాఫీస్.

N.B : పోస్టుద్వారా సలహా కోరువారు ఫీజు రు. 15/- జవాబుకు పోస్టు బిళ్ళలు పంపవలెను.

SWASTIK

విశాల దువ్వెనని గోడకి తగిలేలా విసిరింది. అది సరిగ్గా రెండు ముక్కల కింద విరిగింది.

"విశీ, ఈ నెల్లో అది ఏడో దువ్వెన నువ్వు విరగ్గొట్టింది" జుట్టు ముడేస్తూ అంది ఉష.

"పోయిన్నెల కన్నా నా గురి యింప్రూవ్ కాలేదూ?" విశాల నవ్వింది. "సమానంగా విరిగింది— అంటే దానిలోని డైనమిక్సు ఆలోచించు. విరిగిన ఏంగిల్ ఫోర్సు, స్పీడు.... యివన్నీ రిఫ్లెక్సు ఏక్షన్‌గా అలవాటవ్వాలా? సరిగ్గా పదిహేను దువ్వెనల ప్రాక్టీసుతో యిది మూడోది -సమానంగా విరిగినది అంటే నా కెపాసిటీ ఫర్ లెర్నింగ్ మోటార్ రిఫ్లెక్సు-ఎంతయ్యింటుంది? లెట్సుసీ...."

"దువ్వెనలు విరగ్గొట్టడం సరదా అందుకి, అది నీ డిఫెన్సు మెకానిజమ్." ఉష మంచం మీదవాలింది. "వెళ్ళావా?"

విశాల భుజాలెగరేసింది. సిగరెట్టు అందుకుంది. "వెళ్ళాల్సిన అవసరం కన్పించడం లేదు. వార్డెను పర్మిషనూ. అంత దూరం వెళ్ళడమూ.... ఎనర్జీ వేస్టు."

"ఎందుకు రమ్మన్నాడంటావ్?"

"ఎవడికి తెలుసు? ఎవడిక్కావాలి?"

"విశీ. అతని ఇన్‌ఫ్లుయన్సు గుర్తుంచుకో. మన డిపార్టుమెంటుతో చాలా మంచి సంబంధాలున్నాయతనికి. నువ్వు పాథాలజీ స్పెషలైజ్ చెయ్యాలంటే శాంతమూర్తి గారు చాలరు. పార్థసారథి కూడా పుష్ చెయ్యాలి. వాళ్ళెవరికీ మన మెరిట్టూ, శ్రమా శ్రద్ధా అక్కర్లేదు. రోజూ గుడ్ మార్నింగ్ చెప్పడం. వాళ్ళన్న ప్రతి మాటకీ యస్సర్ అనడం కావాలి...."

ఉషగట్టిగా ఊపిరిపీల్చి వదిలింది. ఒక్కవూపులో కాళ్ళు పైకి తెచ్చి హలాసనం వేసింది.

"సర్లెద్దూ. వెళ్తాను. కొంచెం కాకా పడతాను. ఓ. కే?" విశాల సిగరెట్టుయాష్ ట్రేలో పడేసి పద్మాసనం వేసుకుని కూర్చుంది. నడుం నిటారుగా నిలబెట్టి, కళ్ళు మూసుకోబోయి. ఆగింది.

"ఏయ్. యింతకీ నేను చెప్తానన్న విషయం గురించి అడగలేదేం?" అంది.

కర్ణపీడాసనంలోకి షిఫ్టయిన ఉష మాటలు అస్పష్టంగా వినిపించాయి. "పార్థసారథి గురించి కాదా?"

"నో. నో. రవిశంకర్ నన్ను డిన్నరుకి పిలిచాడు."

"మరింత సేపూ ఎందుకు చెప్పలేదు?" ఉష చిరుకోపంగా అంది.

"ప్రతాప్ ఉడుక్కుంటాడంటావా?"

"అలాగని చెప్పి నువ్వెళ్ళడం మానుకుంటావా?" ఉష శరీరం మళ్ళీ మంచం మీద తిన్నగా సాగింది. బోర్లా తిరుగుతూ అంది. "విశీ, చివరికి నువ్వూ ప్రేమలో పడుతున్నావా?" ఆమె కంఠంలో నవ్వు ధ్వనించింది.

విశాలకళ్ళుమూసుకుంది. "ప్రతాప్‌వుత్త మొద్దు. నాకతను పాఠాలు చెప్పడమే ముఖ్యం. నాకతని మీద జాలి— స్నేహం తప్ప.... నీకు తెల్సుగా ఉషలూ. అతని



మైసూర్ సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బెంగుళూరు.

# మల్లెపందిరి

## తెలియకపోతే తంటా తెలిస్తే తంటా

ఒక అర్భకుడు కవిత్వం వ్రాయాలని చాలా ఉబలాట పడుతున్నాడు. ఒక పెద్ద మనిషిని సలహా అడిగాడు. అతడు ఇలా సమాధానం చెప్పాడు :

కవిరాజ మవిజ్ఞాయ కుతః కావ్య క్రియాదరః?

కవిరాజంచ విజ్ఞాయ కుతః కావ్య క్రియాదరః?!!

నువ్వు పద్యాలు రాయాలంటే మహాకవి రచనలు చదవాలోయ్. మహాకవి రచనలు చదవందే కవిత్వమెక్కడ అబ్బుతుంది? అయితే ఒక పేచీ వుంది. మహాకవి రచన చదివాక నువ్వింక కవిత్వం మరి రాయవు. ఎందుకంటే అంత గొప్ప రచన నువ్వెలాగా చెయ్యలేవుకదా. అందుచేత చతికిలబడిపోతావు. ఎతావాతా నీకు కవిత్వం అబ్బే అవకాశం ఉన్నట్టు కనపడదు.

—సౌభరి

కదిలించడానికి ప్రయత్నించడం టైము వేస్టు. రవిశంకర్ అలాకాదు. కొండల నుంచి ఉరికే సెలయేటి లాంటి వాడు. అతను కావాలనుకున్నాక. ఎలాంటిఅడ్డంకీ అతన్నాపలేదు. ఐ లైక్ హిజ్ స్పిరిట్." అంది.

"అదే....కాకిపిల్ల కాకికి ముద్దు అన్నారు." ఉష ధనురాసనంలోకి వంచింది శరీరాన్ని.

విశాల చురుగ్గా లేచి ఉష మంచం వైపు వంగింది ఉషకళ్ళుతెరిచేలోగాఅరికాళ్ళలో కితకితలు పెట్టింది.

"ఏయ్ నిన్నూ...." ఉష స్ప్రింగ్ లాగా ధనురాసనం లోంచి విడి దొర్లింది. విశాల పొట్టలో ఒక చెయ్యి గుద్దింది. రెండో చేత్తో కాళ్ళని పక్కకి తోస్తూ....

విశాల బాలన్సు తప్పి ఉష మీద అడ్డంగా పడింది. పడుతూనే దొర్లి ఉష జుట్టుపట్టుకుని మెడచుట్టూరా ఓ చెయ్యిబిగించింది. విశాల బరువుని తోసెయ్యలేక పెనుగులాడి తన శరీరాన్నే బయటికి లాక్కునే ప్రయత్నం చేసింది ఉష. మోకాళ్ళ మీద కూర్చుని ఓ మోకాలు ఉష వెన్నెముక మీద నొక్కిపెట్టి "మళ్ళీ అను" అంది విశాల.

"తా వలచింది రంభ. తా మునిగింది గంగ...." ఉష ఆయాసంగా నవ్వింది.

కారిడార్‌లో మెస్ బెల్ మ్రోగింది.

* * *

ఉష చేతిలో ఓ ప్లేటుతో గదిలోకి అడుగు పెట్టింది. రాత్రి పదకొండు అవుతోంది. విశాల యింకా రాలేదు. చివరికి తనువెళ్ళి, కిచెన్ లోంచి మిల్స్ తీసుకుని తిని, విశాలకి రెండరటి పళ్లు తెచ్చింది. రూంలో బ్రెడ్ జామ్ వున్నాయి. టీ పెట్టుకోవాలంటే హీటరుంది. మిల్క్‌పౌడరు లేదు. పద్మిని గదిలోంచి తెచ్చుకోవాలి. ఎందుకింత ఆలస్యమయిందో తోచడం లేదు. ఉషకి ఆదుర్దాగా వుంది.

లైట్‌స్విచ్చికోసం తడుముకొని లైట్ వేసింది విశాల. మంచం మీగ దోమతెర వాలి వుంది. విశాల బోర్లా పడుకుని వుంది. మొహం గోడవైపుకి తిప్పుకుంది లైటు వెయ్యగానే.

"విశీ, తింటావా" మెల్లిగా అడిగింది ఉష.

వద్దన్నట్టు తలూపింది.

"తినేసి వచ్చావా? యింతాలస్యమయిందేం?" ఉష పేటు కిటికీలో పెట్టి దోమ తెర తొలగించబోయింది.

"ప్లీజ్, లీవ్ మి ఎలోన్." విశాల మాటలు బొంగురుగా, అస్పష్టంగా వచ్చాయి. తలగడా వల్లనా? విశాల ఏడుస్తోందా?

"విశీ. ఏమయిందమ్మా?" కంగారుగా అంది ఉష.

విశాల తల అసహనంగా కదిలి "రేపు చెప్తా... ప్లీజ్."

ఉష ఊరుకుంది. పొద్దుట అడగచ్చులే అనుకుంటూ నైటీ తొడుక్కుని అలారం పెట్టి లైటు తీసేసింది. "గుడ్‌నైట్" అంది. విశాల పలకలేదు.

నిద్రకుపక్రమించిందే కాని హాస్టలు హాల్లోని గోడ గడియారం రెండు కొట్టాక కూడా ఉష మెలుకువగానే వుంది! విశాల అసలు కదలిక లేకుండా అసహజంగా పడుకుంది. దాన్నిబట్టే తెల్సిపోతోంది- విశాల నిద్రలో లేదని.

నిట్టూర్చి గోడవైపు తిరిగింది ఉష. రవిశంకర్‌తో బయటకి వెళ్ళిందా? పార్థసారథిని చూడ్డానికి వెళ్ళిందా? అతనేమన్నా అన్నాడా? ఏమయింది?

కలత నిద్ర పడుతున్నప్పుడు: కలలో లాగా వెక్కిళ్ళు వినబడ్డాయి. ఉషకి కాస్సేపేమిటో అర్థమవలేదు. హఠాత్తుగా తెలివి తెచ్చుకుని లేచింది. "విశీ...." దోమతెర తొలగించి మంచంమీద కూర్చుంది. విశాల భుజం మీగ చెయ్యి వేసి అంది "విశీ-ఏమయిందో చెప్పు ప్లీజ్. నువ్విలా ఏమీ చెప్పకుండా ఏడిస్తే నాకెలా తెలుసుంది చెప్పు?"

విశాల వెక్కిళ్ళు ఎక్కువయ్యాయి. ఉష చెయ్యి తోసేసింది. ఉష భుజాలు పట్టి తనవైపు తిప్పుకుంది. "ఎందుకమ్మా? విశీ ఏమయిందో చెప్పు ప్లీజ్." ఉష గొంతుకూడా బొంగురుపోసాగింది.

విశాల పెనుగులాడింది. వదలించుకుందుకు. "విశీ నువ్విలా ఒక్క మాటైనా ఆడకుండా ఏడుస్తుంటే నాకు భయంగా వుంది" అంటూ ఉష లేచింది లైటు వెయ్యడానికి.

విశాల వెక్కిళ్ళ మధ్య అంది. "లైటెయ్యకు ప్లీజ్." ఉష చటుక్కున కూర్చుని విశాల తలని తన వొళ్ళోకి లాక్కుంది. "చెప్పు మరి" అంది. విశాల

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
–శస్త్రచికిత్స
అవసరములేదు!

ఏడుపు ఉధృతం పెరిగింది. ఉష మౌనంగా ఆమె తల నిమురుతూ కూర్చుంది. క్రమంగా విశాల వెక్కిళ్ళు తగ్గాయి. ఉండుండి వెక్కుతూ ఉష ఒడిలో తల దాచుకుని వుండిపోయింది.

"రవితో డిన్నరు కెళ్ళావా?" మృదువుగా అడిగింది ఉష. "ప్రతాప్ ఏదన్నా గొడవపెట్టాడా?"

"ఊహుఁ" తల అడ్డంగా ఆడించింది విశాల. విశాల ఫ్రింజిని సవరిస్తూ అడిగింది ఉష: "పార్థసారథి ఇంటికెళ్ళావా?"

విశాల ఏడుపు అదుపు తప్పింది ఓ నిముషం. "ఏమన్నా అన్నాడా? మందలించాడా? నువ్వేదన్నా తొందరపడి అన్నావా?"- తల అడ్డంగాతిప్పిందివిశాల. బొంగురుపోయిన గొంతులోనించి "తనే యిండియా కింగ్స్ ఆఫర్ చేశాడు నాకు." ఉషకి అంత గంభీరతలోనూ నవ్వొచ్చింది.

"మొదట్నుంచి ఏంజరిగిందో చెప్పు." అంది తను చదివిన సైకియాట్రీ పుస్తకాలు గుర్తుకి తెచ్చుకుంటూ. మాటల కోసం తడుము కుంటూ ఆగి ఆగి. విశాల చెప్పిన దాని సారాంశం యిది:

ఫస్టక్లాసు స్టూడెంటనివిన్నాడుట. నీ వీక్ సబ్జెక్ట్సు ఏవని అడిగాడు. లేవని చెప్పింది. గోల్డ్ మెడల్ ఎక్స్పెక్టు చేస్తున్నావా అన్నాడు. నవ్వి ఊరుకుంది. నేనో మాట చెప్పి వుంచుతాను సరైన వ్యక్తులకి అన్నాడు. థాంక్స్ అంది. చేతనైనంత ముద్దుగా, మర్యాదగానవ్వింది. స్మార్ట్ గర్ల్ వని విన్నాను, నీకు చాలామంది స్నేహితులున్నారుట గదూ అన్నాడు. విశాల తన సహజ ధోరణిలో తన ఫిలాసఫీని వివరించింది. స్నేహితులతో సరదాగా గడిపెయ్యడం (అందరికీ చెయ్యగలిగినంత సాయం చెయ్యడం. నేడు కోసం బ్రతకడం. ఓ వారం కన్నా ఎక్కువ ముందరకి చూపు సారించకపోడం. ఉల్లాసం ఉత్సాహం- స్పీడు.

అలాంటి సిద్ధాంతాలని నీ హెల్తు తట్టుకోగలుగుతోందా? అన్నాడు. అంటే అంది. సిగరెట్లు వగైరా వగైరా... భుజాలు ఎక్స్ప్రెసివ్‌గా కుదిపాడు. లేచి కమాన్ నీ జనరల్ కండిషన్ చూద్దాం అన్నాడు. నా హెల్తుకేం ఫరవాలేదు. ఐ యామ్ ఫిట్ అంది. మైడియర్ యంగ్ లేడీ నేనూ డాక్టర్ని. నువ్వింకా పట్టా పుచ్చుకోలేదు అన్నాడు నవ్వుతూనే. భుజంమీద చెయ్యేసి టేబ్ దగ్గరికి నడిపించుకు వెళ్ళాడు. నాకో డాకర్ ఉన్నాడు అంది. నేను పార్థసారథిని అన్నాడు. మీకనవసరంగా శ్రమ అంది. నా పెటాల్. యిట్స్ ప్లెజర్ అన్నాడు.


విశాల మళ్ళీ బావురుమంది.

మసక వెన్నెల వెలుతురులో ఉష లేచి విశాల టేబిలు మీది సిగరెట్టు పాకెటు తీసి రెండుసిగరెట్లు వెల్గించింది. విశాల పెదవుల మధ్య ఒక దాన్నుంచి. విశాల చాచిన చెయ్యి అందుకుంది. "విశీ. కామ్ డౌన్ ప్లీజ్." అంది ఉష. చేతిలో విశాల చెయ్యి వణుకుతోంది.

"చెప్పు తర్వాతేమయింది?"

నీ పేరెంట్సు ఫలానా ఊళ్ళో వున్నారు? యిక్కడ గార్డియన్ ఎవరూ? ఎప్పుడైనా ప్రేమలో పడ్డావా? యింత చక్కని పిల్లవి-బాయ్ ఫ్రెండ్సు ఎంత మంది? నీకిన్ని వ్యాపకాలు కదా. ఫస్ట్‌క్లాసు తెచ్చుకునేంత ఎప్పుడు చదువుతావు? మీ ప్రొఫెసర్లకి నువ్వే పెట్‌వి లాగుందే? సిగరెట్లేనా, యింకా దురలవాట్లున్నాయా?

పెద్దమనిషి తరహా చొప్పదంటు ప్రశ్నలతో పార్థసారథి ఎగ్జామినేషను సాగింది. అది చెకప్ కాదు. పార్థసారథి కింకేదో ఆలోచనలున్నట్టుగా సాగిందిట. ఏమైనా అంటే అతనే తనని అపార్థం చేసుకున్నా నంటాడేమోనని భయం. అసలేం చేస్తున్నాడో అర్థమయింది. పార్థసారథి పలుకుబడి. గోలు మెగలూ. ఒకవేళ అల్లరి పెడితే తన మీదికే మచ్చ వచ్చేలా పేటు ఫిరాయిస్తాడేమోనన్న బెంగ. అసలతని ఉద్దేశం తెలియనివ్వని సంభాషణొకటి. ఎదురు చూడని సిట్యుయేషన్. అక్కడికీ తన అయిష్టతని అసహనాన్ని చెప్పుతూనే వుంది. చివరికి నాకు ప్రెస్టీకాన్సరుందం

టూరా? అనడిగింది అతనిచేతులతో నేస్తూ. ఉష దాదాపు రహస్యంగా అంది "ఏమన్నాడు?"

"రెడ్ రైడింగ్ హుడ్ కథ గుర్తుందా? అమ్మమ్మా నీ కళ్ళెంత పెద్దవి?..." విశాల కంఠం పూడుకుపోతోంది. "మేక తోలు లోంచి తోడేలు బయటపడింది...." విశాల కళ్ళెత్తి ఉషకేసి చూసింది.

ఉషకి మాటలు దొరకలేదు. రెండు సార్లు- నోరు విప్పబోయి ఆగిపోయింది. ఉషకళ్ళు అడిగిన ప్రశ్నకి విశాల వెక్కిళ్ళ మధ్యనే తన టీ షర్టుని మెడదాకా పైకి తొయ్యడమూ జీన్సు బెల్టువిప్పి జిప్ కిందకి లాగడమూ అభినయించింది.

ఉష కళ్ళు చక్రాల్లా అయ్యాయి. "అంతదాకా ఎలా ఊరుకున్నావు విశీ?"

"అదేదో రొటీను చెకప్ లాగా మాట్లాడుతుంటే విసుక్కోను, నాకే లేనిపోని అనుమానాలు. వెధవ ఊహలు అనుకున్నా." ఏడుస్తూనే విసుక్కుంది విశాల.

తన సిగరెటు పారేసి విశాలని దగ్గరికి తీసుకుంది ఉష. "విశీ-చెప్పు కంప్లయింట్ యిద్దాం. అతని అంతు తేల్చేద్దాం" అంది.

"ఎవరు నమ్ముతారు? నా కెలాంటి యిమేజి వుందో తెల్సినవాళ్ళు ఎవరూ నమ్మరు. నేనే అతన్ని వలలో వేస్కుందుకు ప్రయత్నించానంటారు, నా కెరీర్ చెడుతుందంతే." విశాల ఉష భుజంలో మొహం దాచుకుంది.

"ఉషా నాకెంతో భయంవేసింది. గట్టిగా కేకలు పెడ్దామని, పారిపోదామని తోచినా, నోరు విడలేదు. అతను నన్ను హిప్నటైజ్ చేశాడనిపించింది. ఒక్కమాట అడ్డు చెప్పలేకపోయాను." ఉష నైటీ మెల్లిగా తడిసిపోతోంది.

విశాలని భుజంమీద తడుతూ వుండిపోయింది ఉష. కాస్సేపటికి విశాలే మళ్ళీ గదిలో మౌనాన్ని చీలుస్తూ అంది. "నేనేం ఆథం శుభం ఎరగనిదాన్ని కాను.... సెక్సంటే తెలీనిదాన్ని కాను. కానీ ఉషా .... నాకిష్టమై, నేను కోరుకున్నవాడితో... డామిట్. నా ఇష్టాయిష్టాలతో పని లేకుండా నా సమ్మతి- సహకారం, లేకుండా- ఆ బ్రూట్ నా శరీరాన్నలా వాడుకున్నాడంటే .... నా కెంత కంపరంగా ఉందో...." విశాల భుజాలు వణుకుతున్నాయి తొక్కిపెట్టిన దుఃఖానికి.

ఉష కళ్లు తుడుచుకుంది. సింపథెటిక్ ఏడుపుతో తాను సాధించగలిగేది ఏదీ లేదు. అని గుర్తుచేసుకుంది. "విశీ...." అంది. విశాల శరీరం ఒక్కసారి బిగదీసుకుంది.

"ఓకే. యిదింకో అనుభవం, కొత్త పాఠం." విశాల కంఠంలో ఆ రోజు మధ్యాహ్నం విశాల క్రీనీడ ధ్వనించింది ఉషకి. తనకి తెలీకుండానే రిలాక్సయింది. పర్వాలేదింక, విశాల తన ఎమోషన్స్ ని కంట్రోలు చేసుకునే ప్రయత్నం చేస్తోంది.

"కనీసం మంచి టేస్టుంది పార్థసారథి"కి అందివిశాల. జీన్సులోంచి టీ షర్టుని పైకి లాగుతూ. "ఛేంజ్ చేసుకో, నేను పద్మని రూం కెళ్ళి వస్తాను" అంది.

డ్రెస్సింగ్ గౌను తొడుక్కుని బయటికి నడిచిన ఉష విశాలకిది చేతులారా తెచ్చుకున్న పరిస్థితి అనిపించింది. ఒక్క క్షణం సేపు. ఎంత లిబరేటెడ్ వుమెన్ అయినా. అంతటి ఫిగర్ ని అలా షోకేసు లాంటి జీన్సు, టీషర్టుల్లో ప్రదర్శిస్తే ఏ మగాడు ఊరుకొంటాడు? అందులోనూ అవకాశం దొరికినపుడు?

పాలపొడరు. టీతో తిరిగొచ్చిన ఉషకి కిటికీలోంచి బయటకి చూస్తూ నుంచున్న విశాల కనపడింది. విశాలజీన్సుబెల్టు, టీ షర్టు గది మధ్యలో పడున్నాయి. హీటర్ ఆన్ చేసి వుంది.

విశాల బట్టలు మడిచి పెట్టేసరికి టీ తయారుచేసి గ్లాసుల్లో నింపింది.

"పద్మని రూం మూసి ఉందాలి. పార్టీ జరిగినట్టుంది. తలుపు వేసుకోడం కూడా మర్చిపోయారు. శవాల్లా పడున్నారు." అంది ఉష.

విశాల పేలవంగా నవ్వింది. "పప్పీకి రోజు ఎమ్. ఓ. వచ్చింది." అంది.

ఉష తన మంచమీద కూలబడింది. "రేపు అప్పుడుగు కానయితే" అంది.

"నేనే యిచ్చేదాన్ని." విశాల ఉష అలారం అందుకుంది. "రేపు ఎగ్గొడదాం" అంది. క్షణం ఆగి రేపేమిటిలే, ఈరోజూ రేపు". అంది. నవ్వడం మొదలెట్టింది.

ఉష కళ్ళు పెద్దవయ్యాయి. "విశీ" అంది ప్రశ్నార్థకంగా. విశాల తల అడ్డంగా ఊపింది. "హిస్టీరికల్ అవడం లేదు. భయపడకు" అంది. టీ తాగేసింది ఒక్క గుక్కలో.

యిద్దరూ ఉషమంచంమీద పడుకున్నారు. ఉష వీపులోకి నిమురుతూ విశాల అంది. "బోడి బ్రేవర్ నాలిబరేషనంతా ఎక్కడికి పారిపోయిందంటావు ఆ టైములో?"

ఉష ఏదో గొణిగింది. తన డ్రమెటిక్ సొసైటీ సెక్రటరీషిప్ గుర్తుకి తెచ్చుకుని. పార్థసారథి నెలానైనా సొసైటీ వ్యవహారాల్లోకి తీసుకురావాలని నిర్ణయించుకుంది. తన ఉనికిని తెలియపర్చినట్టు అవుతుంది.

విశాల నవ్విన కదలికకి. "ఊ?" అంది.

"కనీసం నా టైము వేస్టవలేదు అంత దూరం వెళ్ళినందుకు." విశాల కంఠంలో నవ్వు నిండింది. ఉషకీ నవ్వొచ్చింది.

"నువ్వూ నీ ఎకానమీ" అంది.

విశాల విలవిలా నవ్వింది. "కాదు ఉషలూ గోళ్ళు మెడలు గురించీ. నేనన్నది సైడ్ బెనిఫిట్స్" అంది.

"ఏది సైడ్ బెనిఫిట్టంటావు?" ఉష ప్రశ్నకి విశాల జవాబివ్వలేదు. నవ్వింతంతే.

వెల్లకితలా పడుకుని సీలింగ్ కేసి చూసింది ఉష. సీలింగ్ కి విశాల అతికించిన ప్రభుసీ పోస్టరు పాలిపోయినట్టు కనబడుతోంది చీకట్లో. కళ్ళు చికిలించిచూస్తే పార్థసారథి మొహంలానే ఉంది. గుడ్ మార్నింగ్ సర్, గుడీవినింగ్ సర్, యస్సర్, నో సర్, అనుకుంది మనసులోనే. "పార్థసారథీ నీకో సర్ ప్రైజ్" రేపు. ★

